క్లుప్తంగా

డాక్టర్ సత్యనారాయణకు సేవారత్న అవార్డు



హసన్‌పర్తి: జాతీయ సేవారత్న అవార్డుకు హసన్‌పర్తి మాజీ సర్పంచ్, స్థానిక వైద్యుడు డాక్టర్ సత్యనారాయణ ఎంపికయ్యారు. ఈమేరకు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ ప్రకటించారు. వచ్చే నెల 15వ తేదీన ఢిల్లీలో జరగనున్న కార్యక్రమంలో సత్యనారాయణ అవార్డు అందుకోనున్నారు.

'సఖి' సేవలను సద్వినియోగం చేసుకోవాలి



సఖి సేవల వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సఖి నిర్వాహకులు, అంగన్‌వాడీలు

కాజీపేట: సఖి వన్ స్టాప్ కేంద్రం, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సేవలను బాధిత మహిళలు, బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత అన్నారు. కాజీపేట మండలం సోమిడి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ అవగాహన సదస్సును శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సఖి సేవల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సఖి లీగల్ టీం కౌన్సిలర్ శ్రీదేవి, కేస్ వర్కర్ వినీల, కల్యాణి, స్వర్ణలత, లావణ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



జాబ్ ఉత్సవ్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న నిరుద్యోగులు, విద్యార్థులు

నయీంనగర్: యువత.. అవకాశాలను సద్వినియోగం చేసుకొని రాణించాలని గీతాంజలి డిగ్రీ కళాశాల డైరెక్టర్ జీ.వేణుమాధవ్ అన్నారు. తెలంగాణ అకాడమీ ఫర్ నాలెడ్జ్ అండ్ స్కిల్ (టాస్క్), నాంది ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహీంద్ర ప్రైడ్ ఆధ్వర్యంలో హనుమకొండ నయీంనగర్ గీతాంజలి డిగ్రీ కళాశాలలో జాబ్ ఉత్సవ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. జాబ్ ఉత్సవ్‌లో రాష్ట్రంలోని పలు కంపెనీలు పాల్గొనగా, ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి నిరుద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీధర్, ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీ, కంపెనీల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఉత్తమ ఉద్యోగికి సన్మానం

ఖిలా వరంగల్: వరంగల్ జిల్లాలోని ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ పరిధిలో ఉత్తమ ఫోర్‌మెన్‌గా వరంగల్ గణేష్‌నగర్‌కు చెందిన మడూరు సోమయ్య ఎంపికయ్యారు. ఈమేరకు ఆయనను కాలనీ ప్రతినిధులు శనివారం సన్మానించారు. అలాగే, రంగశాయిపేట పద్మశాలి పరపతి సంఘం అధ్యక్షుడిగా గుండు పూర్ణచందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుని అభినందించారు. కార్యక్రమంలో పేర్ల కుమారస్వామి, బీవీఆర్.ప్రసాద్, విలాసాగరం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఎంజీఎం: కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని ఆల్ బ్రాహ్మణ్ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్, ఐఎంఏ సంయుక్తంగా వరంగల్‌లోని కెమిస్ట్ భవనంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. వైద్య శిబిరాన్ని తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రారంభించగా, కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రాకేష్, వైద్యులు శరత్‌కుమార్, నరేశ్, మోహన్‌రావు, శేషుమాధవ్, శ్యామల, కరుణాకర్, శిరీష, సందీప్, సంధ్య, జ్యోత్స్న, కీర్తి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణకు సహకరించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కాజీపేట: రానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపేలా ఒత్తిడి చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు కోరారు. ప్రశాంత్‌నగర్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మంద రాజుమాదిగ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు శనివారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో దండోరా జాతీయ నాయకులు బొడ్డు దయాకర్ మాదిగ, జన్ను మధుకర్, ఈసంపెల్లి రాజు, పూర్ణయ్య, ఈర్ల కుమార్, ఎం.గోపాల్, గోలి సుధాకర్, గంగారపు మల్లన్న, బిర్రు గోపాల తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు



ప్రభుత్వ కళాశాలలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ ధర్మేంద్ర, అధ్యాపకులు



ఆర్ట్స్ కళాశాలలో శ్రద్ధాంజలి ఘటిస్తున్న ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య, అధ్యాపకులు



ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన కాళోజీ

తన కవితల ద్వారా ప్రజాకవి కాళోజీ నారాయణ రావు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తిని రగిలించారని పలువురు గుర్తుచేశారు. కాళోజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి శనివారం నివాళులర్పించారు. తెలంగాణ యాసతో ఆయన పలు పుస్తకాలు రచించి, ఎందరినో ఉద్యమకారులుగా తయారు చేశారని కొనియాడారు.

\- సాక్షి నెట్‌వర్క్



కాళోజీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు



బాలసముద్రం సీపీఐ కార్యాలయంలో కాళోజీకి నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు



హసన్‌పర్తి: కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



కాశిబుగ్గలో కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీపీటీఎఫ్ బాధ్యులు



కాళోజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న హనుమకొండ హనుమాన్‌నగర్ కాలనీవాసులు

పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా



యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్న చీఫ్ విప్

కాజీపేట రూరల్: బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేట 47వ డివిజన్ శాంతినగర్‌కు చెందిన రైల్వే కార్మికుడు పీ.నాగేశ్వర్‌రావు ఇటీవల గుండె సంబంధిత వ్యాధికి హైదరాబాద్‌లో చికిత్స పొంది స్వగృహానికి చేరుకున్నారు. ఈమేరకు బీఆర్ఎస్ కార్యకర్త యాకూబ్‌తో కలిసి శాంతినగర్‌లోని నాగేశ్వర్‌రావు ఇంటికి వినయ్‌భాస్కర్ శనివారం వెళ్లి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగరావు, నాయకులు మర్యాలకృష్ణ, సిరిల్‌లారెన్స్, పోతుల సాంబయ్య, నయీం జుబేర్, మైలారం శంకర్, బొట్టు రాజు, యాకూబ్, సల్లూరి నాగేశ్వర్, బరాబరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

హన్మకొండ: పలు పార్టీల నుంచి పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈమేరకు వారికి హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యక్రమంలో కండువాలు కప్పి పార్టీలోకి చీఫ్ విప్ ఆహ్వానించారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, నాయకులు నయీమొద్దీన్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి సర్కారు ప్రాధాన్యం



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

హసన్‌పర్తి: పేదల సంక్షేమానికి తెలంగాణ సర్కార్ అధిక ప్రాధాన్యం ఇస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. 55వ డివిజన్ భీమారానికి చెందిన నరేందర్‌కు రూ.2లక్షల ఎల్‌ఓసీని అందించారు. హనుమకొండలోని తన స్వగృహంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో వర్తించిన వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నట్లు వివరించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరులో వర్ధన్నపేట నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే నగరాభివృద్ధి



ప్రచారం చేస్తున్న ప్రదీప్‌రావు, నాయకులు

దేశాయిపేట: స్మార్ట్ సిటీ, హృదయ్, అమృత్ పథకాలకు కేంద్రం ఇచ్చిన నిధులతోనే వరంగల్ నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని బీజేపీ నేత, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. 21వ డివిజన్ తిలక్ రోడ్డు లోతుకుంటలో శనివారం నిర్వహించిన ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు, రిజర్వేషన్ల గురించి వివరించారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్, కోమాకుల నాగరాజు, మస్నా దిలీప్, కందుకూరి శ్రీనివాస్, ముల్క అమర్, కొత్తకొండ సతీష్, యాదగిరి, వంగరి ప్రదీప్, వెయిగల శ్రీనివాస్, అపురూప సాయి, ధర్మపురి రామారావు, శ్రీనివాస్, సాంబశివుడు, కోట సతీష్, కొడరి రవి, అరికాల రవి తదితరులు పాల్గొన్నారు.

చింతల్‌లో 'మేరీ మిట్టీ... మేరా దేశ్'



మట్టిని సేకరిస్తున్న నాయకులు

న్యూశాయంపేట: ఆజాదీ కా అమృత్ ఉత్సవాల్లో భాగంగా వరంగల్ నగరంలోని 36వ డివిజన్ చింతల్‌లో మేరీ మిట్టీ, మేరా దేశ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. స్థానిక భక్తాంజనేయ దేవస్థానంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేపీ నాయకులు కుసుమ సతీష్, గంటా రవికుమార్, వన్నాల వెంకటరమణ పాల్గొన్నారు. ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మట్టిని సేకరించారు. కార్యక్రమంలో నాయకులు ఆడెపు వెంకటేష్, వీరప్రతాప్, రంజిత్, రఘునాథ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, గోవింద్‌సింగ్, అజయ్, ప్రసాద్, అరుణ్, మురళీకృష్ణ, నాగరాజు, సీను రాజు, రాజ్‌కుమార్, రాజు, శ్రీధర్, పాపయ్య, మహేష్, గురుసాయి, వెంకటాచారి పాల్గొన్నారు.

ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం



సమావేశంలో మాట్లాడుతున్న ఆరెల్లి కృష్ణ

ఖిలా వరంగల్: బ్రాహ్మణీయ, హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా కలిసికట్టుగా పోరాడుదామని న్యూడెమోక్రసీ నాయకుడు ఆరెల్లి కృష్ణ, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బాలరాజు పిలుపునిచ్చారు. మావో సంస్మరణ సభ సందర్భంగా వరంగల్ మధ్యకోటలో బండి కోటేశ్వర్‌రవు అధ్యక్షతన మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు 47వ వర్ధంతి సభ శనివారం జరిగింది. ముఖ్యఅతిథులుగా వారు హాజరై మావో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. దేశాన్ని ప్రధాని మోదీ ప్రభుత్వం తిరోగమన దిశగా తీసుకెళ్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్ణాశ్రమ ధర్మాన్ని, బ్రాహ్మణీయ హిందూ వ్యవస్థను కాపాడుతూ పార్లమెంట్‌ను ఉపయోగించుకుని రాజ్యాంగ సంస్థలు, ప్రజాస్వామిక హక్కులపై దాడులు చేస్తోందని విమర్శించారు. దేశంలో లౌకికవాదులు ప్రజాస్వామిక వాదులు, మేధావులు, పీడిత వర్గాలు కలిసి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎర్ర జయబాబు, ఇనుముల కృష్ణ, నారాయణ, కరుణాకర్, గద్దల ప్రభాకర్, ఏలియా, రాజు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఐదు స్థానాల్లో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పోటీ



మాట్లాడుతున్న నైనాలశెట్టి మూర్తి

హసన్‌పర్తి: త్వరలో జరగనున్న ఎన్నికల్లో రాష్ట్రంలోని ఐదు అసెంబ్లీ స్థానాల్లో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నైనాలశెట్టి మూర్తి అన్నారు. చింతగట్టు క్యాంప్‌లో పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాలకుర్తి, వర్ధన్నపేటలో శాసనసభ స్థానాల్లో పార్టీ అభ్యర్థులు పోటీ చేసినట్లు చెప్పారు. 2024లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమిని ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఉదయ్‌కిరణ్, మారపల్లి మల్లేశం, రజిత, వీరు నాయక్, కుమార్, బుజేందర్, సుదర్శన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మానవీయ విలువలు పెంపొందుతాయి



పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

హన్మకొండ కల్చరల్: పిల్లల్లో భాష, వ్యక్తి సామర్థ్యాలు, మానవీయ విలువలు పెంపొందడానికి తరగతి గది గ్రంథాలయం ఉపయోగపడుతుందని మహాత్మా జ్యోతిరావు పూలే ఖిలా వరంగల్ గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య అన్నారు. కాళోజీ జయంతి, తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురుకులంలో తరగతి గది గ్రంథాలయాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు పుస్తక పఠనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఏటీపీ రమణారెడ్డి, చంద్రశేఖర్, జూలూరు నాగరాజు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

టికెట్లకు ఆశావహుల దరఖాస్తులు



హన్మకొండ: దరఖాస్తు అందజేస్తున్న రావు పద్మ

హన్మకొండ: ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి పలు పార్టీల అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థిత్వానికి పలువురు ఆశావహులు దరఖాస్తు చేసుకున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిత్వానికి ఆ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ దరఖాస్తు చేశారు. శనివారం వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ చేసి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి 50 వాహనాలతో భారీ కాన్వాయ్‌తో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రావు పద్మ దరఖాస్తు అందజేశారు.

బీజేపీ పశ్చిమ టికెట్ కోసం విష్ణువర్ధన్..

చిల్పూరు: మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే టికెట్ కోసం శనివారం దరఖాస్తు చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తుల నమోదు కేంద్రంలో వరంగల్ పశ్చిమ టికెట్ ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

వర్ధన్నపేట టికెట్‌కు మార్టిన్ లూథర్..

కాశిబుగ్గ: వర్ధన్నపేట నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిత్వానికి వరంగల్ క్రిస్టియన్ కాలనీకి చెందిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోలెపాక మార్టిన్ లూథర్ దరఖాస్తు చేసుకున్నారు. స్థానిక నాయకులతో కలిసి ర్యాలీగా హైదరాబాద్ రాష్ట్ర పార్టీ కార్యాలయానికి శనివారం వెళ్లి బీజేపీ జనరల్ సెక్రటరీ గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ శ్రీనివాస్ గౌడ్ దరఖాస్తు అందించారు.

బీజేపీ తూర్పు టికెట్‌కు శ్రీనివాస్..

వరంగల్: బీజేపీ నుంచి వరంగల్ తూర్పు నియోజకవర్గం అభ్యర్థిత్వానికి కొత్తవాడకు చెందిన ఆడెపు శ్రీనివాస్.. బీజేపీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు హైదరాబాద్‌లో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులకు దరఖాస్తు అందజేశారు.

స్టేషన్ ఘన్‌పూర్ టికెట్‌కు బాబురావు

కాజీపేట అర్బన్: బీజేపీ స్టేషన్‌ఘన్‌పూర్ టికెట్‌ను తనకు కేటాయించాలని 31వ డివిజన్ న్యూశాయంపేటకు చెందిన రామిండ్ల బాబురావు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన తను బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సేవలందిస్తున్నట్లు చెప్పారు. తనకు స్టేషన్‌ఘన్‌పూర్ టికెట్ కేటాయిస్తే బీజేపీ జెండా ఎగురవేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

హుస్నాబాద్ స్థానానికి భరత్‌గౌడ్..

హసన్‌పర్తి: హుస్నాబాద్ అసెంబ్లీ స్థానం కోసం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్ దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మతో కలిసి దరఖాస్తు అందజేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం కేశవాపూర్‌కు చెందిన భరత్‌గౌడ్.. నగరంలోని ఐపీఎస్ విద్యాసంస్థల డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

వరంగల్ జిల్లాలో 1,836 మంది ఉపాధ్యాయుల దరఖాస్తు

కాళోజీ సెంటర్ : బదిలీల కోసం వరంగల్ జిల్లాలో 1,836 మంది ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకున్నారు. వారి సర్వీస్ బుక్స్ పరిశీలన గత ఆదివారం పూర్తికాగా.. జాబితాను విద్యాశాఖ అధికారులు వెబ్‌సైట్‌లో ఉంచారు. ఆది, సోమవారాల్లో అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన పూర్తి చేస్తారు. 12, 13వ తేదీల్లో సీనియార్టీ జాబితాను ప్రదర్శిస్తారు.

బీసీ సింహగర్జనను విజయవంతం చేయండి

నయీంనగర్: ఈనెల 10న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహించనున్న బీసీ సింహగర్జనను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల జగదీశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈమేరకు సింహగర్జనను విజయవంతం చేయాలని శనివారం ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలు, విద్యార్థులు, నిస్వార్థ ఉద్యమకారుల ప్రాణత్యాగంతో ప్రత్యేక తెలంగాణ వచ్చిందని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణలో బీసీలు అణగదొక్కబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సంక్షిప్తంగా

హనుమద్గిరి ఆంజనేయ ఆలయంలో పూజలు



హన్మకొండ కల్చరల్: హనుమకొండ పద్మాక్షిరోడ్డులోని హనుమద్గిరి ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ఆలయ అర్చకుడు ఆరుట్ల రామాచార్యులు ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, భక్తులకు అన్నప్రసాదాల వితరణ చేశారు.

చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తాం

వరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ రజక దోబీ అభివృద్ధి సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లెంగుల సుకుమార్, జిల్లా అధ్యక్షుడు అశోక్‌పవన్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈమేరకు రాష్ట్ర నాయకుల అనుమతి పొందినట్లు పేర్కొన్నారు.

విద్యార్థులను చితకబాదడం దారుణం

హసన్‌పర్తి: పీహెచ్‌డీ అడ్మిషన్లలో అక్రమాలు జరిగాయని నిలదీసిన విద్యార్థులను పోలీసులు చితకబాదడం దారుణమని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు.

అభివృద్ధి పనులకు సహకరించాలి

హసన్‌పర్తి: అభివృద్ధి పనులకు స్థానికులు సహకరించాలని కార్పొరేటర్ జక్కుల రజిత కోరారు. భీమారం – గోపాలపురం కల్లు మండువా వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను ఆమె శనివారం పరిశీలించారు. కాగా, రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇతర చోటుకు తరలించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, కాలనీవాసులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మామునూరు: ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్‌కు చెందిన రిటైర్డ్ ఏఆర్ ఎస్సై గోపాల్‌రెడ్డి (62) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. కాగా, ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులను టీఎస్ఎస్పీ రిటైర్డ్ పోలీస్ అధికారుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగరాజు ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఇనుగాల జోగిరెడ్డి శనివారం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి రూ.10 వేలు అందజేశారు. పరామర్శించిన వారిలో సత్తయ్య, కత్తి సమ్మయ్య, గాజుల కుమారస్వామి, వేమనరెడ్డి, నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆటోనగర్ వాసులు

వరంగల్: తూర్పు ఎమ్మెల్యే నరేందర్‌ను క్యాంపు కార్యాలయంలో కాకతీయ ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కట్రోజు కన్నయ్య, రియాజుద్దీన్ శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆటోనగర్‌లో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు వేణు, జక్కం ప్రవీణ్, కే.రాజు, ఇమ్రాన్, సాదిక్, ఆర్.రాజు, అంజి, మసూద్, కుమార్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్ల పరిశీలన

ఖిలా వరంగల్: వరంగల్ 37వ డివిజన్ దూపకుంట గ్రామ శివారులో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ తుది దశకు చేరుకుందని, త్వరలోనే పేదలకు అందించనున్నట్లు తెలిపారు.

వన భోజనాలను విజయవంతం చేయాలి

వరంగల్: వరంగల్ ఉమ్మడి ఆర్యవైశ్య మిత్ర బృందం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏకాదశి రోజున నర్సంపేట రోడ్డులోని కిరాణా అండ్ అనాజ్ హోల్‌సేల్ కాంప్లెక్స్‌లో నిర్వహించనున్న శ్రావణమాస వనభోజన కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు, పురుషులకు, కపుల్స్, చిన్నపిల్లలకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాలు ఉదయం 9నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ట్రస్మా నూతన కార్యవర్గం ఎన్నిక

ఖిలా వరంగల్: ట్రస్మా వరంగల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, కార్యదర్శి మధుసూదన్, కోశాధికారి ఐవీ.రమణారావు నియమించినట్లు ట్రస్మా జిల్లా సలహాదారు ఎస్.వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఆర్టీఏ జంక్షన్ సమీపంలోని బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్‌లో టస్మా జిల్లా కమిటీ అధ్యక్షుడు అంకితి వీరస్వామి అధ్యక్షతన నూతన కార్యవర్గ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా అంకతి వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా బిల్లా రవి, కోశాధికారిగా ఠాగూర్ జ్ఞానేశ్వర్ సింగ్, జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఆడెపు శ్యాంసుందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా సతీష్‌కుమార్, కోడెం శ్రీధర్, పాన్నోజు చక్రపాణి ఎన్నికయ్యారు.

ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం



హన్మకొండ కల్చరల్: కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులపై పాలకులు ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బోద్యం చూస్తున్నారని యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళోజీ కళాక్షేత్రానికి పూలమాల వేసి కాళోజీకి శనివారం నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నాయకులు కామ సంజయ్ పటేల్, సెహ్వాగ్, చందు, మురళి, భాను, గణేష్, రాకేష్, వెంకట్ పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో బీసీలకే టికెట్లు ఇవ్వాలి



కాశిబుగ్గ: రాబోయే రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో అన్ని పార్టీలు బీసీలకే టికెట్లు కేటాయించాలని తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ ఇన్‌చార్జ్ బర్కం రాంమోహన్ డిమాండ్ చేశారు. కాశిబుగ్గలో సంఘం జిల్లా అధ్యక్షుడు బేతి రాజు అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి పోయారని అన్నారు. బీసీలను అన్ని పార్టీలు ఓటు బ్యాంక్‌గా వాడుకుంటున్నాయని వాపోయారు. సమావేశంలో బీసీ సంఘం నాయకులు పైడిపాల వెంకటేశ్వర్లు, దొడ్డిపాటి శేఖర్, గోగికార్ క్రాంతికుమార్, గుంటి మధుసూదన్ పాల్గొన్నారు.